ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

విశాలాంధ్ర - తగరపువలస: భీమిలి మండలం టి.నగరప్పాలెం పంచాయతీకి చెందిన వల్ల నాగరాజు ఇంటి మేడపై నుండి 11 కేవీ విద్యుత్ వైరు ప్రమాదకరంగా ఉంది. గతంలో వైజాగ్‌లో ఉండే సమయంలో అప్పటి విద్యుత్ సిబ్బంది అలా వైర్లు వేసేసారని కానీ ఇప్పుడు ఇళ్ళు వాడకంలో ఉండడంతో చాలా ప్రమాదకరంగా మారిందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. పిల్లలకు భుజానికి తగిలే ఎత్తులో ఉండడంతో పలుమార్లు పంచాయతీ కార్యాలయానికి తమ సమస్యను పరిష్కరించమని వినతిపత్రాలను ఇచ్చినప్పటికీ తమ సమస్య పరిష్కారం జరగలేదని వాపోతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

యువగళం పాదయాత్ర సరికొత్త అధ్యాయం

- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్
- సందడిగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు
- స్వచ్ఛందంగా 400 మంది యువత రక్తదానం
- ఉచిత వైద్య, దంత, కేన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతం
- 100 కేజీల కేక్ కట్ చేసిన నేతలు

విశాలాంధ్ర - విశాఖ: యువగళం పాదయాత్రతో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రంలో సరికొత్త అధ్యాయం సృష్టించారని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్‌లు అన్నారు. వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో గురువారం వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో ఐటీ, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా లోకేష్ పాదయాత్ర చేస్తూ రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి యువ నేత లోకేష్ కీలక పాత్ర పోషించారని అన్నారు. తన పుట్టినరోజు వేడుకలకు కూడా దూరంగా ఉండి రాష్ట్రాభివృద్ధి కోసం దావోస్ వెళ్లారని కొనియాడారు. ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేని తన లాంటి సాధారణ వ్యక్తికి గొప్ప అవకాశమిచ్చి వీఎంఆర్‌డీఏ చైర్మన్ బాధ్యతలు అప్పగించారని లోకేష్‌కు ఎంవి ప్రణవ్ గోపాల్ ధన్యవాదాలు తెలిపారు.

400 మంది రక్తదానం:

ఐటీ, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో

నిర్వహించిన రక్త దాన శిబిరంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత సుమారు 400మంది రక్తదానం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఉచిత వైద్య శిబిరంలో మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు.

ఉచిత దంత వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం 100 కేజీల భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీ భరత్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టీడీపీ విశాఖ పార్లమెంట్ నియోజక వర్గ అధ్యక్షుడు గండి బాబ్జి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కుమార్తె శ్యామల దీపికా, కూటమి పార్టీల నేతలు బుదుమూరి గోవింద్, ఈతలపాక సుజాత, పుచ్చా విజయకుమార్, నాగలక్ష్మి, మత్రివేముల శ్రీనివాస్, అనంత లక్ష్మి, రతన్ కాంత్, పల్లా ఉమారాణి, అనేక మంది టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

21, 31 జీవోలను రద్దు చేయాలి

విశాలాంధ్ర - విశాఖ: ఆటో మోటారు కార్మికులపై ఆర్థిక భారాలు వేస్తూ జారీ చేసిన 21,31 జీవోలను రద్దు చేయాలని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ రెహమాన్, సీహెచ్.కాసుబాబు డిమాండ్ చేశారు. టౌన్ కొత్త రోడ్డు సున్నపు వీధిలో శ్రీ దుర్గా గణపతి ఆటో స్టాండ్ నుంచి 15 మంది ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిమానాలను భారీగా పెంచారని విమర్శించారు. దీనివల్ల ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ఇన్సూరెన్స్, ఆర్టీఏ చలానాల వల్ల ఇబ్బందులు పడుతున్న తరుణంలో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు కేంద్ర ప్రభుత్వం కొత్త జీవోలు ఆటో మోటార్ కార్మికులకు ఉరి తాళ్ళుగా మారాయని విమర్శించారు. ప్రతి మోటార్ డ్రైవర్‌కు మెడి క్లెయిమ్ ఐదు లక్షలు, ప్రమాదంలో చనిపోతే రూ.10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. వారి కుటుంబాలకు పీఎఫ్ వచ్చే విధంగా భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 30, 31 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ రాష్ట్ర నాలుగో మహాసభలు విజయవాడలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలో ఉన్న ఆటో మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమం రూపొందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.సత్యనారాయణ, జి.సతీష్, బి.వేణుగోపాల్, డి.జగ్గారావు, జి.పాపారావు, బి.సూర్య నారాయణ, వి.శ్రీను, జి.తిరునాద్, టి.శ్రీనివాసరావు, ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

తూర్పు ఎమ్మెల్యేతో పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6, 7, 8, 9 తేదీలలో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 22వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదుగా గోడ పత్రికను గురువారం ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలు వంటి మత్తు పదార్థాలపై యువత పోరాడాలని అదేవిధంగా ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీపై, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చిన హామీను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పడాల గోవింద్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.మధు రెడ్డి, గోవింద్, కౌన్సిల్ సభ్యులు రావి అశోక్, తేజ పోలారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశాఖ లోక్‌సభ సభ్యులు శ్రీ భరత్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం దక్షిణ నియోజకవర్గ రాష్ట్ర ఎన్టీఆర్ సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ పాదయాత్రతో టీడీపీని విజయం దిశగా తీసుకువెళ్ళిన ఘనత లోకేష్‌కే దక్కుతుందని అన్నారు. గండి బాబ్జీ మాట్లాడుతూ లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకోవటం సంతోషంగా ఉందని అన్నారు. రక్తదానం చేస్తున్న యువతకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్, భీమిలి టీడీపీ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, అక్కరమాని విజయ నిర్మల, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

భీమిలి: అందరూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఉపముఖ్యమంత్రిగా చూడాలని అంటున్నారని, పీవీ నరసింహారావు తర్వాత తెలుగు వారెవరూ చేపట్టని ప్రధాని పదవిలో ఆయన్ను చూడాలని తాను కోరుకుంటున్నానని టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్న లోకేష్ ఎందుకు ప్రధాని కాకూడదన్నారు. లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం భీమిలి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన మాట్లాడారు. పార్టీలోని యువత స్ఫూర్తి ప్రదాతగా భావించే లోకేష్ దావోస్‌లో ఉన్నా, లక్ష సభ్యత్వాలు చేసిన భీమిలిలోని ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేయడం ఎంతో ఆనందకరమైన విషయమని చెప్పారు. ప్రజా సమస్యల పట్ల పట్టుదల, అంకితభావం, నిబద్ధత లోకేష్ పాదయాత్రలో కనిపించా యన్నారు. విద్యా శాఖ మంత్రిగా ఇంటర్ విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ప్రవేశపెట్టడంతో పాటు విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న అనేక నిర్ణయాలు ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి, సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, బాణా సంచా కాల్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు, చీరలు, పండ్లు పంపిణీ చేశారు.

సాగర్ నగర్: జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో బోడేపూడి దొరబాబు ఆధ్వర్యంలో గురువారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నారా లోకేష్‌కు పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం వార్డ్ కార్పొరేటర్ నొడగల అప్పారావు మాట్లాడుతూ నారా లోకేష్ జన్మదినం ఎన్నో జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఐటీ శాఖకు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు టిడిపి వార్డు అధ్యక్షుడు రాంబాబు, బాబురావు, శతపతి మంగాదేవి, కిల్లి శ్యామలరావు, బొడ్డు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకొని పారిశ్రామిక ప్రాంతం టిడిపి వార్డ్ అధ్యక్షులు నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. 61వ వార్డు రామకృష్ణాపురం హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆ వార్డు టిడిపి అధ్యక్షులు, టీఎన్‌టీయూసీ పారిశ్రామిక ప్రాంత అధ్యక్షులు మజ్జి సోమేష్, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, నాయకులు ఊరుకోటి మహేష్, ఊరుకోటి పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలో వేదికపై అధిష్టింపజేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. పిదప గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. స్వామివారిని విశ్రాంత సుప్రీం కోర్టు న్యాయమూర్తి వెంకట రెడ్డి దర్శించుకున్నారు.

కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియలో అపశృతి

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: విశాఖ ఏఆర్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న కానిస్టేబుల్స్ ఎంపిక ప్రక్రియ లో అపశృతి చోటుచేసుకుంది. 1600 మీటర్ల రన్నింగ్ అనంతరం స్పృహ తప్పి పడిపోయిన అభ్యర్థి కేవీ శ్రవణ్ కుమార్‌ను హాస్పిటల్ కి సిబ్బంది తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందిన కానిస్టేబుల్ అభ్యర్థి శ్రవణ్ కుమార్ మరణ వార్త విన్న తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. పోలీస్ అవ్వాల్సిన కొడుకు పుట్టినరోజు నాడే మాకు దూరం అయి వెళ్లిపోయాడంటూ తల్లిదండ్రులు, బంధువులు రోదించారు.

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర - ఆనందవరం: జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్. జె. చంద్రశేఖర రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. 6, 10 తరగతుల విద్యార్థులతో ఇంటరాక్షన్ అయి సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల ప్రగతిని సమీక్షించి 100% ఫలితాలు వచ్చేటట్లు ఉపాధ్యాయులకు తగు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా సి, డి గ్రేడ్ విద్యార్థులు ఉత్తీర్ణతకై సబ్జెక్టుల వారీగా యాక్షన్ ప్లాన్ గురించి చర్చించారు. అలాగే 6వ తరగతి విద్యార్థులపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వారికి అన్ని సబ్జెక్టులలో బేసిక్స్ నేర్పించవలసినదిగా సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్‌పి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ సేవలు యువతకు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర - మల్కాపురం: నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన పాత్ర స్ఫూర్తిదాయకం అని, ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఆజాద్ హింద్ ఫౌజ్ నాయకుడిగా ఆయన చూపిన సాహసం చిరస్మరణీయమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ నేతాజీ దేశభక్తి నిరుపమానం అయినదని అన్నారు. చిన్నతనం నుండి ఎంతో శ్రద్ధగా చదివి, ఐ.సి.ఎస్. ఉత్తీర్ణుడై, భారత విద్యార్థుల సత్తాను చూపిన నాయకుడు నేతాజీ అని అన్నారు. సమావేశంలో నేతాజీ జీవితం గురించి, ఆయన స్థాపించిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గురించి జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి తెలియజేశారు. అనంతరం సుభాష్ చంద్ర బోస్‌పై క్విజ్ నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు లక్ష్మీదేవి, పెద్ద సంఖ్యలో వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలోని బంటుపల్లి గ్రామపంచాయతీ ముచ్చర్ల గ్రామాల్లో పశు వైద్య శిబిరం నిర్వహించారు. అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ చిన్నయ్య, ఉచిత పశు వైద్య శిబిరాల స్పెషలాఫీసర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నేరుగా రైతులతో మాట్లాడుతూ అందరూ పశుసంవర్ధక శాఖ నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సెమెన్ ద్వారా ఆడపిల్ల పథకం గోకులం షెడ్లు వాటి ప్రయోజనాలు వివరిస్తూ అనంతరం గోడపత్రికలను ఆవిష్కరించి, నట్టల నివారణకు క్రమం తప్పకుండా పశువులకు మందులు త్రాగించాలని తెలిపారు. 56 పశువులను తనిఖీ చేసి 35 లేక దూడలకు నట్ట నివారణ మందులు త్రాగించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి.అనిల్ కుమార్, పశువైద్య సిబ్బంది, రైతులు బంటుపల్లి సాదురావు, అప్పలనాయుడు, సంతోష్, ప్రసాద్, అశోక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - మధురవాడ: కొమ్మాది సబ్ స్టేషన్ 11కేవి సేవానగర్ ఫీడర్ మరమ్మతుల నిమిత్తం ఈనెల 24వ తేదీ శుక్రవారం ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. కొమ్మాది జంక్షన్, శ్రీనివాస నగర్, సాయిరాం కాలనీ, జిసిసి లేఔట్, టీచర్స్ లేఔట్, అమరావతి కాలనీ, సూర్యా పేపర్, డ్రైవర్స్ కాలనీ సాయిరాం కాలనీ, వెంకట్ నగర్, ఎస్సీ కాలనీ, మాస్టర్ స్కూల్ ఏరియా మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదన్నారు. కావున ఆయా ప్రాంతాల ప్రజలు గమనించి తమకు సహకరించాలని కోరారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర - మల్కాపురం: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను పారిశ్రామిక ప్రాంతం 59వ వార్డు స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గన్నబాబు తనయుడు మౌర్యసింహ పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉరుకుటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేకేఆర్ గౌతమ్ పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 97వ వార్డు చిన ముసిడివాడలో గల డాక్టర్ కేకేఆర్ గౌతమ్ పాఠశాల దశమ వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రిన్సిపాల్ ఆర్.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బిజెపి పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు, విశాఖ జిల్లా కార్యదర్శి నాదెళ్ల జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల విశాఖ డీన్ శేషుబాబు, శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ భవాని తదితరులు పాల్గొన్నారు.

బీసీల సమస్యలపై పరశురామరాజుకు వినతి

విశాలాంధ్ర -పెందుర్తి: జిల్లాలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడు పరశురామరాజుకు ఏపీ రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి బాణాల పరిపూర్ణాచారి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి కిలపర్తి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. విశాఖ బీజేపీ పార్లమెంటరీ కార్యాలయంలో గురువారం కొత్త అధ్యక్షుడు పరుశురామరాజుతో వారు భేటీ అయ్యారు. బీసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు ఎం.కృష్ణ కాంత్, విద్యార్థి విభాగం నాయకుడు సిహెచ్ చైతన్య, అనిల్ పాల్గొన్నారు.

గీతం విద్యార్థుల ఫ్లాష్ మాబ్

విశాలాంధ్ర - మధురవాడ: ఈ ఏడాది జనవరి 29,30,31 తేదీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ నిర్వహిస్తున్న గీతం ఎక్స్‌లెన్స్ మీట్ (జెమ్) 2025 యువజనోత్సవానికి సన్నాహకంగా గురువారం విశ్వవిద్యాలయం ఆవరణలో ఫ్లాష్ మాబ్‌ను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవసిన జాగ్రత్తలను వివరిస్తూ విద్యార్థులు ఫ్లాష్ మాబ్‌లో నృత్యాలు చేశారు. "సామర్థ్య" పేరిట నిర్వహిస్తున్న జెమ్-25 యువజనోత్సవాన్ని భవిష్యతులో యువతను నాయకత్వ లక్షణాలతో బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా వివిధ కార్యక్రమాలను మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు జెమ్-25 చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న ఎస్.ఎస్.మిశ్ర తెలిపారు. అలాగే వివిధ కళాశాల నుంచి విద్యార్థులు క్రికెట్, బ్యాడ్మింటన్, త్రోబాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

5వ వార్డులో జీవీఎంసీ జోన్-2 కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర - పీఎం పాలెం: జీవీఎంసీ జోన్-2 కమిషనర్ ఫణి రామ్ గురువారం 5వ వార్డ్ పరిధిలో సర్వే నం:27 శివశక్తినగర్ రోడ్డులో కొండవాలు ప్రాంతాలైన అయ్యప్పనగర్, వివేకానంద నగర్, ముత్యాలమ్మకాలనీ, గాంధీ నగర్, శివశక్తినగర్ శ్మశాన వాటిక, బొట్టవాని పాలెం చెరువు తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, జోన్-2 కమిషనర్ ఫణి రామ్‌తో కలసి సుడిగాలి పర్యటన చేశారు. ఈ పర్యటనలో వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత ఇంటి పన్నులు లేక తాగునీటి ఇంటి కొళాయిలు వేయడంలో జాప్యం జరుగుతుందని కావున ఇంటి పన్నులు వేయాలని అలాగే వార్డ్‌లో గల శ్మశాన వాటికలు అభివృద్ధి పనులు నత్త నడకన సాగుతున్నాయని అవి తొందరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ హేమలత జోనల్ కమిషనర్ ఫణిరామ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ కిషోర్, ఆర్ఐ ప్రదీప్, ఏఈ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కాకరా శ్రీను, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ - విశాఖపట్నం
పత్రికా ప్రకటన
రహదారి అభివృద్ధి ప్రణాళికపై పౌరుల అభ్యంతరాలు / సూచనలు
RC No. 02/2025/ACP-VIII, dt.23.01.2025
కమీషనర్,మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం వారు పెందుర్తి నుండి ఆనందపురం రోడ్డు వరకు ప్రధాన రహదారికి అనుసంధానించే 150'-0" అడుగుల వెడల్పు గల రహదారి అభివృద్ధి ప్రణాళికను ఆమోదించియున్నారు. ప్రతిపాదిత రహదారి 150'-0" రోడ్డులో పెందుర్తి నుండి ఆనందపురం వరకు సర్వే నెంబర్లు 2పి,3పి,6పి జిత్తాడ గ్రామము సర్వే నెంబర్లు 107పి, 134/పి, 135/పి, 136/పి,137/పి, 141/పి, 142/పి, 143/పి, 144/పి, 145/పి, 146/పి, 148/పి, 153/పి, 154/పి, 159/పి, 190/పి, 191/పి, 192/పి, 193/పి, 195/పి, 196/పి, 198/పి, 199/పి, 201/పి, 202/పి 204/పి, 205/పి, 218/పి, 220/పి, 221/పి, 222/పి, 223/పి,224/పి, 225/పి, 226/పి, 227/పి, 228/పి, 231/పి, 233/పి, 235/పి, 236/పి, 237/పి పెందుర్తి గ్రామము. ఆనందపురం బైపాస్ రోడ్డు జీ.వి.యం.సి బౌండరీ అయ్యప్పస్వామి గుడి టు అనకాపల్లి (పెందుర్తి రైల్వే బ్రిడ్జి వయా పెందుర్తి జంక్షన్), పెందుర్తి మండలం, విశాఖపట్నం, ఆమోదింపబడిన మాస్టర్ ప్లాన్-2041 నందు సదరు రోడ్డు 150'-0" మీ.. జీ.వి.యం.సి జి.ఓ.ఎం.ఎస్.నెం. 136, తేది. 08.11.2021 నందు ప్రతిపాదించి యున్నారు. అందువల్ల ప్రజలు తమ అభ్యంతరాలు/సూచనలు జి.వి.ఎం.సి నందు సమర్పించి సమాచారము అందజేయవలసిందిగా కోరడమైనది. దీనికి సంబంధించి పెందుర్తి నుండి ఆనందపురం రోడ్డువరకు 2.65 కి.మీ పొడవుతో కలుపుతూ 150'-0" అడుగుల వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రహదారికి సంబంధించిన RDPపై ఆమోదానికి సంబంధించి జి.వి.ఎం.సి ద్వారా ఈ నోటిఫికేషన్ వెలువడిన తేది నుండి 07 రోజులలోపు సూచనలు/అభ్యంతరములు మొదలగునవి లేనట్లయితే రహదారి అభివృద్ధి ప్రణాళిక RDP యొక్క ఆమోదము నిబంధనల ప్రకారము ప్రాసెస్ చేయబడుతుంది.
Sd/- కమీషనర్, జి.వి.ఎమ్.సి

టీఎన్‌టీయూసీ కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మల్కాపురం: హిందూస్తాన్ షిప్ యార్డ్ (టీఎన్‌టీయుసి) కార్యాలయంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు యూనియన్ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఉరుకూటి మురళీధరరావు, జనరల్ సెక్రటరీ సి. హెచ్.రాము, కోశాధికారి జుంజూరు మహేష్, వేల్ఫేర్ కమిటీ చైర్మన్ జె.జగదీష్ కుమార్, ప్రచార కమిటీ చైర్మన్ ఐ.కూర్మారావు, మాజీ ఆఫీస్ బేరర్స్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్‌లో 30 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర - విశాఖపట్నం: తాము 2021లో ప్రారంభించిన అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ 8 భారతీయ రాష్ట్రాలలోని 272 జిల్లాల్లో 3 మిలియన్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరియు 20,000 మందికి పైగా ఉపాధ్యాయులకు విజయవంతంగా శిక్షణ ఇచ్చిందని అమెజాన్ ఇండియా కంట్రీ మేనేజర్ సమీర్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో జరిగిన అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ యొక్క 'కెరీర్స్ ఆఫ్ ది ఫ్యూచర్' సమ్మిట్ ప్రారంభ ఎడిషన్‌లో మాట్లాడుతూ సాంకేతిక రంగంలో లింగ అంతరాన్ని తగ్గించడానికి రూపొందించబడిన ఈ కార్యక్రమం ప్రధానంగా టైర్ 2 నగరాల్లో నివసించే 6 మరియు అంతకంటే ఎక్కువ తరగతుల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని, హిందీ, ఇంగ్లీష్, తమిళం, తెలుగు, కన్నడ, ఒరియా మరియు మరాఠీతో సహా ఏడు భారతీయ భాషలలో ఆకర్షణీయమైన, బహుభాషా అభ్యాస సామగ్రిని వారికి అందిస్తుందన్నారు.

రాష్ట్రంలో జెఎస్ డబ్ల్యూ తయారీ కేంద్రం

విశాలాంధ్ర - విశాఖపట్నం: మానవరహిత వైమానిక వ్యవస్థలను (యూఏఎస్) తయారు చేయడానికి వీలుగా అత్యాధునిక తయారీ సౌకర్యాన్ని తెలంగాణలో స్థాపించడానికి జె ఎస్ డబ్ల్యు డిఫెన్స్ యొక్క పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ అయిన జేయస్‌డబ్ల్యుయూఏవీ లిమిటెడ్, తెలంగాణ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వ్యూహాత్మక కార్యక్రమంలో భాగంగా, అమెరికాకు చెందిన ప్రముఖ రక్షణ సాంకేతిక సంస్థతో సాంకేతిక ఒప్పందం ద్వారా ఈ ప్రాజెక్టులో సుమారు రూ.800 కోట్లు జేయస్‌డబ్ల్యుయూఏవీ పెట్టుబడి పెట్టనుంది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు లో ఉన్నతాధికారులు మరియు జేఎస్‌డబ్ల్యు గ్రూప్‌కు చెందిన పార్థ్ జిందాల్ సమక్షంలో ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

నూతన వ్యాపార ప్రారంభోత్సవంలో పరిమి భువనేశ్వరి

విశాలాంధ్ర - తగరపువలస: జనసేన నాయకురాలు స్థానిక ఒకటవ వార్డు ఇంచార్జ్ పరిమి భువనేశ్వరి తగరపువలసలో నూతన ఎస్ ఆర్ కె గోలి సోడా ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని నిర్వాహకుడు కరుణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు కరుణ్ కుమార్‌తోపాటు వీర మహిళలు, పరిమి ప్రీతం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో కోరాడ

విశాలాంధ్ర - ఆనందపురం: టీడీపీ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ మెంబర్ శ్రీ మతుకుమిల్లి భరత్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ

ప్రధాన కార్యదర్శి యువ నాయకులు ఆంధ్ర రాష్ట్ర మానవ వనరులు అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పాల్గొన్నారు. ఐటీ మంత్రిగా విద్యాశాఖ మంత్రిగా లోకేష్ దేశ విదేశాల్లో పర్యటించి ఐటీ సదస్సులు నిర్వహించి పెట్టుబడులు రాబట్టడంలో సఫలం అయ్యారని రాష్ట్ర ప్రగతి కొరకు తన వంతు బాధ్యతగా ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

బ్యాంకింగ్ వ్యవస్థ డిపాజిట్ ఖాతాల వివరాలు తెలుసుకోవాలి

విశాలాంధ్ర - ఆనందపురం: మారుతున్న కాలంతో పాటు ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు బ్యాంకింగ్ వ్యవస్థ డిపాజిట్ ఖాతాల గురించి పూర్తిగా తెలుసుకోవాలని ఎల్డిఎం శ్రీనివాస్ తెలిపారు. గురువారం బంటువల్లి

గ్రామపంచాయతీ రోడ్ లో ఉన్న వివేకానంద జూనియర్ కళాశాల నందు ఏర్పాటుచేసిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషనల్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు ప్రాజెక్టు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవలు పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని , నగదు రైతు లావాదేవీలు, వయో వృద్ధులకు బ్యాంకింగ్ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఇటీవల కల్పించిన సదుపాయాలు డిపాజిట్ ఖాతాల అదన ప్రయోజనాలు మొదలగు విషయాలు గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ పందిరి శివ, వర్క్ షాప్ రిసోర్స్ పర్సన్స్ ఎస్ హరి ,ఎస్ బాలకృష్ణ, కళాశాల డైరెక్టర్ ఈశ్వరరావు, ట్రైనర్స్ హేమంత్, రామ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెదుళ్ళ నరవ ముత్యమాంబను దర్శించుకున్న ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 88 వ వార్డు వెదుళ్ళ నరవ గ్రామంలో శ్రీ ముత్యమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానికులు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మొల్లి ముత్యాలు ,రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందుల రమణ, సీనియర్ నాయకులు రాజన్న, పైడ్రాజు, సూరిబాబు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జీవీఎంసీలో పట్టణ ప్రణాళిక విభాగంపై ఫిర్యాదులు స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగంకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులను, వినతులను స్వీకరించడం జరుగుతుందని విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ డాక్టర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జివిఎంసిలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నప్పటికీ పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి అధికంగా ప్రజల నుండి ఫిర్యాదులు/వినతులు వస్తున్నాయని ఇన్‌చార్జ్ కమీషనరు తెలిపారు. కావున పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఫిర్యాదులను, వినతులను ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి పట్టణ ప్రణాళిక అధికారులు ప్రత్యేకంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వీకరిస్తారని కమీషనరు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ కమిషనర్ తెలియజేశారు.

ఈ-ఆఫీసు నిర్వహణ సాంకేతిక అంశాలపై శిక్షణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ సమావేశమందిరంలో 3 జిల్లాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పరిపాలనాధికారులకు ఈ ఆఫీస్ నిర్వహణ, కార్యాలయ రికార్డులు అందుబాటులో ఉన్న నిధుల వినియోగం, సాంకేతిక అంశాలపై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.నారాయణ మూర్తి, ఉప కార్యనిర్వహణాధికారి కె.రాజ్ కుమార్ అధ్యక్షతన శిక్షణ జరిగింది. మూడు జిల్లాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పరిపానాధికారులకు మండల ప్రజా పరిషత్‌లలో అవసరమైన రికార్డుల నిర్వహణ కొరకు మండల పరిషత్ లలో ఖచ్చితమైన రికార్డుల నిర్వహణ ప్రాముఖ్యతపై దృష్టి సారించాలని ఆదేశించారు. అన్ని సంబంధిత రికార్డుల యొక్క ఖచ్చితమైన, సకాలంలో మెయింటెనెన్స్ ఉండేలా చూసుకోవాలని ఉప కార్యనిర్వహణాధికారి కె.రాజ్ కుమార్ ఆదేశించారు. మండల స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి, సమర్థవం తమైన పాలన అందించేందుకు, అభివృద్ధి పనులను వేగవంతం చేసి అందు బాటులో వున్న నిధులను ఆర్థిక సంవత్సరం ముగిసేలోగ ఖర్చు చేయవలసిందిగా సీఈవో, డిప్యూటీ సీఈవో విలువైన మార్గనిర్దేశం చేయడంతో పాటు కీలక ఆదేశాలు జారీ చేశారు. డిజిటల్ వేదికలను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి, ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయడానికి అవసరమైన నైపుణ్యాలు, పరిజ్ఞానంతో పాటు ప్రభుత్వ ఖాతాలకు జమచేయవలసిన బాకాయిలను ఎప్పటి కప్పుడు జమ చేసి అట్టి నివేధికలను

ఈ కార్యాలయమునకు సమర్పించవలసిందిగా ఎంపీడీవోలు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సంధ్బంగా శ్రీమతి శ్వేత డి.సి.టి.ఓ విశాఖపట్నము వారు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జి.యస్.టి.పై అవగాహన కల్పించారు. సజావుగా, సమర్థంగా చెల్లింపుల కోసం ఈ-గ్రామ్ స్వరాజ్ ప్లాట్ ఫామ్ ద్వారా అభివృద్ధి ప్రణాళికలలో పొందుపరచిన అభివృద్ధి పనులను ఆయా కేటాయింపులకు అనుగుణముగా ఖర్చు చేయుటకు మరియు ఇందు విషయమై ప్రభుత్వ సాంకేతిక వనరులను ఉపయోగించుకోవడంపై పి.పి.టి ద్వారా సమగ్ర శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో మూడు జిల్లాల ఎంపీడీవోలు, పరిపాలనాధికారులు చురుగ్గా పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పద్మనాభం: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరములో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ గాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పద్మనాభం మండల పరిషత్ అభివృద్ధి విస్తరణ అధికారిని మీనా కుమారి మాట్లాడుతూ అహింసా వాదంతోనే స్వరాజ్యం చిందిస్తుందని నమ్మిన వ్యక్తి, స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పేర్కొన్నారు. అహింస ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చిన మహానుభావుడు నేతాజీ అని తెలిపారు. ఆజాది హిందూ ఫౌజ్ పేరుతో స్వతంత్రంగా ఒక సాయుధ దళాన్ని ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున యువతను ఆకర్షించి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని తన వంతు పాత్ర పోషించారు. సుభాష్ చంద్రబోస్ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెండుసార్లు పని చేయగా, స్వాతంత్ర ఉద్యమాలలో 11 సార్లు పైగా జైలు శిక్ష అనుభవించారని తెలిపారు. యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి ఎందరో స్వాతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా మీనా కుమారి కోరారు. ఇదిలా ఉండగా కటక్ లో 1897, జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించారని, ఆయన మరణం ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయిందని మీనా కుమారి గుర్తు చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ మానవ సేవా జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, తమటపు నాగమణి, ఉప్పాడ అప్పారావు, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, పాలూరి కృష్ణారావు, సిరిపురపు వెంకట్రావు, సారిక ఎర్నిబాబు, బర్ల కనక, మరగడ గౌరీ రెడ్డి, బంగారమ్మ, ఆదిలక్ష్మి, అధిక సంఖ్యలో నేతాజీ అభిమానులు పాల్గొన్నారు.

బెహరా ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - పెందుర్తి : రక్తదానం ప్రాణదానంతో సమానమని బెహరా విద్యాసంస్థల సెక్రటరీ డా. బెహరా చైతన్య అన్నారు. నరవ బెహరా ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో నేషనల్ సర్వీస్ స్కీం ఆధ్వర్యంలో ఏ ఎస్ రాజా వాలంటరీ బ్లడ్ సెంటర్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. బెహరా చైతన్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదానం చేసినవారవుతామని, అంతే కాకుండా మన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరు స్వచ్ఛందంగా రక్త దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని సూచించారు. రక్తదాన శిబిరంలో నర్సింగ్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, కళాశాలల విద్యార్థిని విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా రక్తదానం చేయడం అభినందనీయని అన్నారు. రక్తదాన శిబిరానికి సుమారు 150 మంది పాల్గొనగా 77 యూనిట్ల రక్తం సేకరించినట్లు బ్లడ్ సెంటర్ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో కళాశాలల అసిస్టెంట్ డైరెక్టర్ బాణాల తరుణ్, ఏ ఎస్ రాజా వాలంటరీ బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. అరుణ(ఎం డి), ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు కామేష్ కుమార్, కామేశ్వరరావు, గోవిందరాజు, బ్లడ్ సెంటర్ కౌన్సిలర్ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర - తగరపువలస: నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడని ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే నేతాజీ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి ఆచరించాడని స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పలరాజు నేతాజీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ మాట్లాడారు. బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశారని గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని నేతాజీ భావించారని ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించారని దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డారని జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశారని జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పరచారని తెలిపారు." మీ రక్తాన్ని ధారపోయండి-మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" వంటి నినాదాలతో ఉద్యమాన్ని నడిపించేవారని 1920 లో సుభాష్ చంద్ర బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ స్థానంలో

నిలవడమే కాకుండా ఇంగ్లీషులో అత్యధిక మార్కులు సాధించి 1921 ఏప్రిల్‌లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్ర పోషించారని విద్యార్థులకు తెలియజేశారు. 2021లో నేతాజీ 125వ జయంతి సందర్భంగా మొదటిసారిగా నేతాజీ జయంతిని పరాక్రమ్ దివస్‌గా జరుపుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక,ఈగల సంజీవి తదితరులు పాల్గొన్నారు.

26న ఐఎస్పీఎల్ ప్రారంభం

విశాలాంధ్ర- విశాఖపట్నం: జనవరి 26న థానేలోని దాదోజీ కొండ్‌దేవ్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐ ఎస్ పి ఎల్) రెండవ ఎడిషన్ కోసం చెన్నై సింగమ్స్ ప్రతిభావంతులైన జట్టులో సియ్యాద్రి ఉన్నారు. గత సంవత్సరం సెమీఫైనలిస్టులుగా, ఫిబ్రవరి 15 వరకు కొనసాగే పొడిగించిన సీజన్‌లో జనవరి 27న ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌తో సింగంస్ తమ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. "నేను అనుకూలత కలిగిన వ్యక్తిని, ఎక్కడైనా మరియు పరిస్థితికి అనుగుణంగా బ్యాటింగ్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాను" అని విజయనగరానికి చెందిన 28 ఏళ్ల యువకుడు చెప్పాడు. అతను ఒక దశాబ్దం పాటు ప్రొఫెషనల్‌గా టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడుతున్నాడు తరచుగా తన వ్యాపారాన్ని కొనసాగించడానికి దేశవ్యాప్తంగా పర్యటిస్తాడు. ప్రతిష్టాత్మక ఐ ఎస్ పి ఎల్ లో సియ్యాద్రికి ఇది తొలి సీజన్ అవుతుంది. "ప్రారంభ వేలంలో జట్లు నన్ను పట్టించుకోకపోవడంతో నేను చాలా నిరాశ చెందాను, ఈసారి ఎంపిక కావాలనే ఏకైక లక్ష్యంతో నేను అదనపు కష్టపడి పనిచేశాను" అని ముగ్గురు తోబుట్టువులలో చిన్నవాడు మరియు కుటుంబ యాజమాన్యంలోని కలప మిల్లులో పనిచేస్తున్న సియ్యాద్రి అన్నారు.